Regd No. [illegible]

To Let

గోలకొండపత్రిక

To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు ఆంధ్ర జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ తా. ౩. ౧౩౫౩ స్వభాను ఆశ్వీజ శు. ౧౩ (౧౧-౧౦-౧౯౪౩) సోమవారము ● సంచిక ౮౩

భారతదేశంతో నిరాహారులక్షోభలు

కలకత్తా, సెప్టెంబరు ౨౨

కలకత్తాలోని ఆస్పత్రులలో ౫౦ మంది నిరాహారులు మరణించిరి.

సెప్టెంబరు ౧౫ తేదీన ఒకభగ్నచిత్తాలు ఉన్నట్లు నిరాహారులైనబాలురు మరణించినట్లు ఒరిస్సా రంగపూరు నుండి వార్త వచ్చినది. అక్కడి జనులు అచికిత్సాలయ వైద్యుడు [illegible] లాభము లేకపోయెను.

నేతకోణాలో నిరాహారులు ముగ్గురు ఆస్పత్రిలో చేర్చబడి మరణించిరి. మరికొందరు [illegible] ఏర్పాటు చేయుచున్నారు.

చేరాలో మరియిరువురు మరణించినారు.

[illegible] ఇంతవరకు [illegible] మంది మరణించిరి.

దక్కాలో బాలాగోజులనుంచి [illegible] పెండిగాని దొరుకుట లేదు. [illegible]

[illegible]

సెప్టెంబరు ౨౨ తేదీన దక్కాలో [illegible] ఆస్పత్రి [illegible] బెంగాలు [illegible] కార్యదర్శి [illegible] మంది [illegible]

[illegible]

సెప్టెంబరు ౨౨ తేదీన కలకత్తా నగరములో [illegible] నిరాహారులు [illegible]

[illegible]

నిర్ధారణ చేసికొని [illegible] ప్రభుత్వము వారికి [illegible] అజ్ఞచేసినారు.

కలకత్తాలో ఆస్పత్రులలో సెప్టెంబరు [illegible] మరణించినారు

హౌరా, సెప్టెంబరు ౨౨

[illegible] ఆహారము లేని కారణముచేత [illegible] చనిపోయినారు.

[illegible], సెప్టెంబరు ౨౨

[illegible]

[illegible], సెప్టెంబరు ౨౨

[illegible] సెప్టెంబరు ౨౨ తేదీన [illegible] శవములు కనిపించినవి

[illegible] నగరంలో సెప్టెంబరు ౨౨ తేదీతో ముగియువారములో [illegible] మంది మరణించిరి.

బొంబాయి, సెప్టెంబరు ౨౨

బొంబాయి [illegible]

కలకత్తా, సెప్టెంబరు ౨౨

[illegible]

కలకత్తా, సెప్టెంబరు ౨౨

[illegible]

[illegible]

రైతులు సంస్థానాధికార్యాలకే అమ్మవలెను

[illegible]

పొగాకుపన్ను

హైదరాబాదు ప్రభుత్వంవారిట్లు ఆజ్ఞాపించుచున్నారు.

౨౧ ఆబాన్ నాడు మహాఘన నిజాంగారి ఫర్మాను జరీదాలో ప్రకటితమైనది. ౧ ఆజూరు ౧౩౫౩ నుండి పొగాకుపన్ను [illegible] ఎవరెవరివద్దనైనా [illegible] పొగాకు కట్టి [illegible] తీసుకొనబడును. [illegible] విచారించి [illegible] పొగాకు [illegible] ప్రయత్నం చేయుటకున్నది. [illegible]

[illegible]

హైదరాబాదు [illegible]

[illegible]

"జహూరీ నోటీస్"

మహాఘన నిజాంగారిట్లు [illegible]

"హైదరాబాదు [illegible]"

[illegible]

[illegible]

[illegible]

గోలకొండ పత్రిక

స్వభాను సం౹౹ర ఆశ్వీజ శు ౧ సోమవారము

మన పశుచికిత్సాశాఖ

పశువుల ప్రాముఖ్యం చాలా పెరిగిపోయింది. యుద్ధానికి పూర్వం పీడఁరలుండెనో అంతే అయిదం తలధఁలు ఇప్పుడున్నవి. మన రాష్ట్రంలో ఇప్పుడు కోళ్లు చాలా గ్రామాలలో కూయుటలేదు. కోడిగ్రుడ్లు కొన్నిగ్రామాలలో మందుకుకూడా దొరకవు. మేకలు యజ్ఞాలకైనా సులభముగా దొరకవు. తుదకు అవులు ఎద్దులుకూడా మాయమౌచున్నవి పాపం! ఆ బ్రిటిషిండియా ప్రభుత్వమువారు గోకరుణానిధులై ఇకముందు ౧౦ ఏండ్లలోపలి ఆవులను ఎద్దులను పాపాటుకుగాని సైన్య గోమధుపర్కానికిగాని వినియోగించ గూడదని ఇటీవలనే శాసించిరి. మన రాష్ట్రములో ఆవును ఎవ్వరున్నూ కోయగూడదని ధర్మామున్నదని అంటారు. ఉన్నదో లేదో మాకు నికరముగా తెలియదుగాని ఆవులను పుష్కలముగా కోయుచు చేయుచున్నారు. ఈ మూడేండ్లనుండి వాటికోత ఎక్కువైనది. మన రాష్ట్రములోని పశువుల సంఖ్యయొక్క లెక్కలనుచూచిన వాటిలోపం కానవచ్చుచున్నది. మనుష్యుల సంఖ్య చాలా పెరిగిపోయినదికాని వ్యవసాయ పశువులసంఖ్య తగ్గిపోయినది.

భారతదేశములో వ్యవసాయం ఎద్దులపైననే ఆధారపడినది. ఎక్కువ పండించండయ్యా అను నినాదమును ప్రచారము చేసేవారు పశువృద్ధి కలుగునట్లు చూడండి అని ప్రధానముగా ప్రచారముచేయవలసి యుండెను. వంకాయలుతింటే జపానీవాండ్లు రారండీ అని పాటపాడితే పాడవచ్చునుకాని వంకాయలను పశువులు లేనిది ఎట్లుపండించవలెను? మన అదృష్టంచేత శ్రీమాన్ లిన్‌లిత్‌గో ప్రభువతంసులుగారు వైసరాజుగా మన దేశములో కాలుపెడుతూనే విత్తనం కోడెలు, విత్తనంకోడెలు అని ప్రచారంచేసిరి. కాని మనదిదౌర్భాగ్యదేశం!! కోడెల్లు, ఆవులు మరుతెక్కువైపోతూ వచ్చినవి. మన రాష్ట్రములో ౧౩౪౯ ఫసలీలో ౬౩ విత్తనం కోడెలుండెను. ౧౩౫౦ ఫ. లో ౪౯ వరకు వాటిసంఖ్య దిగిపోయెను. మొత్తం రాష్ట్రానికి ౪౯ విత్తనంకోడెలు' అంటే మూడుతాలూకాలకొకటి!" ఇది విత్తనంకోడెల ప్రచారఫలితం!! హిందువులు ఎద్దుల ప్రాముఖ్యతను గమనించియే ఆవులతింటే మహాపాతకం అనిరి. ఈ అంశ ఇంకేపశువులకున్నూ పెట్టలేదు. దీని గమనించనివారు

"క్షీరే ఆపూ యొక్క మశి శక్య
హొబ్బుబ్బ హొబ్బబ్బహేబా పతి?"

అని వెక్కిరించుచూ వచ్చినారు. ఇట్లే ఇంకా ౪ ఏండ్లుకాలపరిస్థితులుండినచో గోమహిమ హిందూస్థానీ ప్రజలకు బాగా కనబడగలదు. అప్పుడే పెద్దపెద్దపట్టణాలలో శిశువులు పాలోపాలు అని మునిసిపాలిటీలవద్ద అలుబలు కొట్టుకొనుచున్నారు. ప్రపంచమందంతటను ప్రతిదేశములో ప్రతిమనిషికి సగటున ఎంత పాలు దొరకునో అందులో దశాంశము కూడా భారతదేశ శిశువులకు దొరకుటలేదని ఇటీవలనే మేము మా సంపాదకీయములో తెలిపియుంటిమి. పాలు లేకుంటే మన శిశువులు ఎట్లు ఆరోగ్యంగా ఎదుగుదురు? మనం గోమాతను కొలిచియు మన కీదుర్గతియెందుకు? నిజము చెప్పవలెనంటే మన గోపూజలు వట్టి బూటకములు! మనమే గోవులను పుష్కలముగా అమ్ముకొనుచున్నాము. మనము ప్రతిగ్రామములో విత్తనంకోడెలను ఉంచుటలేదు. ప్రతిగ్రామంలో బంచరాయికి తగినంత భూమిని వదలుటకై ప్రభుత్వముతో మొరపెట్టుకొనుటలేదు. మన ఆవులకు మంచితిండి పెట్టుటలేదు. యూరోపుదేశపు ఆవులు సగటున ఎంతపాలిచ్చునో అందు దశాంశపు పాలను కూడా సగటున మన ఆవులిచ్చుటలేదు. మన దేశములోని పట్టణాలలో ఇంకేమైనా దొరుకుతుంది కాని కల్తీలేని నెయ్యిమాత్రము దొరకదు! "ఋణంకృత్వా ఘృతంపిబేత్" అన్నారు మన నాస్తికులుకూడా. అప్పులుచేయుటలో హిందూస్థానీలే అగ్రతాంబూలము పొందినారుగాని ఘృతం మాత్రము వారికి లభించుటలేదు! ఇప్పుడు మన దేశీనగరాలలో వనస్పతి ఘృతమట నేతిబీరకాయవంటి ఘృతము ఒకటి ప్రచారమగుచున్నది. అందు వేరుసెనగనూనెతప్ప మరేమియులేదు. అయినా దానినే జనులు బాగా వాడుకొనుచున్నారు. దల్దాఅట (Dalda) అదేమిటో మరొక కృతకఘృతము ప్రచారములోనికి వస్తున్నది. అది నెయ్యికాదు. నెయ్యివలె ఉంటుంది. వాసన అనగా సువాసనగాని దుర్వాసనకాని దానికి లేదు. ఇక పల్లెటూరివారు మంచినెయ్యిలో ఏమేమో కలిపి అమ్ముటకు నేర్చుకొన్నారు. వ్యవసాయ ప్రధానమగు దేశమునకీగతి. సర్కారువారు కల్తీనెయ్యిని అమ్మితే అరెస్టుచేస్తామని శాసించినారు. కాని వారు ఏమయ్యెంగడికిపోయి నేతిని వాసనచూచినాసరే కల్తీనేయి తప్ప మంచినెయ్యి వారికి దొరకదు. కాని అరెస్టులులేవు చట్టుబండలులేవు! పాలలో నీరుకలిపి అమ్మని పుణ్యాత్ములు దేనగరాలలోనూ లేరు. అది కల్తీకాదా? న్యాయశాస్త్రము కాదంటుంది. అట్లైనచో హైద్రాబాదు సంరక్షక ఆర్డినెన్సు భారత సంరక్షక ఆర్డినెన్సులు ఎన్నోకలవు కదా. వదిలో పదకొండు పాలశాసనం కూడా ఒకటి చేసివేస్తే బాగుంటుంది. ఏమయ్యా పాలలో నీరుకలిపి తేకూడా శిక్షయేనా? అదెవ్వరిని బాధించినది. నీరుకలిపితే కల్తీనెయ్యివలె దుర్వాసన వస్తుందా? పాలు విరిగిపోతావా లేక మురిగిపోతావా? అని అంటారా చిత్తగించండి. అగ్గిపుల్లల డబ్బిని అరపైసా యెక్కువగా అమ్మితే ఎందుకశిక్షించుతారు. అరపైసాకే అగ్గిపుల్లలు తంపు పట్టెనా? ఇంట్లో ధాన్యము ఎంతఉందో సరిగా తెలుపకుంటే మూడేండ్ల జైలు శిక్షకదా ధాన్యం నిలువ తెలుపకుంటే ధాన్యం పుచ్చిపోతుందా? పాలలో నీరుకలిపితే అనీటిలో టైఫాయిడ్, ఆమప్రవర్తి నారిము ఎగరోగాల క్రిములు చేరియుండును అట్టినీటితో కలిసినపాలు రోగాలకు హేతువగును. పాలద్వారా క్షయాది రోగాలుకూడా సంభవించునని డాక్టర్లు అంటారు. ఇన్ని ప్రమాదాలుండగా నీరుకలిపినపాలను కల్తీపాలని ఎందుకు నిర్ణయించగూడదు?

శ్రీ భ. కామేశ్వరరావు గారు

శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు హైద్రాబాదులో వారమురోజులు శ్రీ కే. వీ. రమణయ్యగారి అతిథులుగానుండిరి. సోమవారమునుండిమరుసగా ఉండిననిన్నిదినాలు ఉపన్యసించిరి. మొదటిదినం శ్రీకృ. దే. రా. భాషానిలయములో హాస్యమునుగూర్చి చాలారసవంతముగా నుపన్యసించిరి. వారి మాటల అమలభినయము, ఉదాహరణపద్ధతి, భావగాంభీర్యము సభ్యుల సవ్వేతరంగాలపై ఓలలాడించెను. రెండవనాడు శ్రీవేమనాంధ్రభాషానిలయములో పద్యరచనగూర్చి మాట్లాడిరి భావరహితమైనగణముల మార్పుచేయువారిని గణాచారులనవచ్చునని. మూడవనాడు శ్రీకృ. దే. నిలయములో పద్యాలకు పాట రాగం తాళం అవసరంలేదని సతర్క్యముగా మాట్లాడిరి- దాని కుదాహరణముగా మరునాడు అందే భారతము, శాకుంతలము మున్నగు గ్రంథాలనుండి పద్యాలను కంఠపాఠముగానే వంతలుగాచదివివేసిరి- ఆచదువుట క్రొత్తపద్ధతియై నాసభ్యులు చాలామంది మెచ్చుకొనిరనిరలే చెప్పవలెను- తర్వాతదినము సికింద్రాబాదులో మాట్లాడిరి. మొన్నశనివారము నాడు హైదరాబాదు రేడియోలో హాస్యమునుగూర్చి మాట్లాడిరి-మాట్లాడిన ఒకగంటకే రైలెక్కి రాజమండ్రికి ప్రయాణమైవెళ్ళిరి-

---

మన దేశములో పశువుల పోషణము సరిగాలేదని తెలిపినాము దానికితోడు ఏటేట పశువులు రోగాలవలన చాలాచనిపోతున్నవి. కోళ్ళకేదోఒక కలరావంటి తెగులువచ్చును. అన్నియు పటపట రాలిపోవును గొర్లకేదో మారివంటిరోగము తగులును అన్నియు నేలగూలును దున్నే ఎద్దులకు దున్నెకు ఆవులకు కలరా, పెద్దరోగము, మసూరు, గాలి, కుంట్లు మున్నగు రోగాలు చాలావచ్చును. వాటిమూలాన వేలకొలదిగా పశువులు చచ్చిపోవును- కొన్నిగ్రామాలలో ఒక్కొక్కమారు ఇందుమిందు ఒక్కబర్రెకూడా లేకుండా రోగమువచ్చిఊడ్చుకొనిపోవును. కుంట్లువస్తే రైతులకొకేదికిత్స తెలియును అది వాతలువేయుట ఎంతబాగా వాతలువేస్తే అంతగట్టిపశువైద్యుడన్నమాట! ఎద్దువస్తే చచ్చేకాని వాతలుమాత్రం బహుబాగా పడినవిరా అని అంటారుజనులు. పశువులకు మాటలేవస్తే మన పశువైద్యులువేసే వాతలపై అవెట్టి అభిప్రాయ మిచ్చునోయేమో? ఎద్దులకు బీజాలుతీసివేసే పల్లెటూరిపద్ధతులను అహింసావాదులుకాస్త చూస్తే బాగుంటుంది. రోకండ్లమధ్య బీజాలను లాగిపట్టి లావైన గూటాలతో సుత్తెపోట్లవలెమర్దించుతుంటేఆఘోరాన్ని చూడగా హృదయంకలవారిచేత కానేరదు. పశుశాఖవారు నాజూకుపద్ధతిని కనిపెట్టినారుకాని వారు అన్నిగ్రామాల అందుబాటులోలేరు. పశువుల రోగాలకు చికిత్సలు ఏమాత్రమున్నా తృప్తికరముగా జరుగుటలేదు. ఇక పశువుల వృద్ధి కలుగునందురా? వృద్ధికిమారుగా క్షయ కలుగుటలో ఆశ్చర్యమేమిన్నీలేదు. ఇక మనపశుచికిత్సాశాఖ (వెటర్నరీ)వారికిని రైతులకునుఎంత సంబంధముకలదో వారివలన రైతులకేమిలాభము కలదో ముందుతడవ చర్చింతుము.

గృహవిక్రయము

రెండవతరుణము

జిల్లానల్లగొండ తా॥ సూర్యాపేట లో (౧౪౭) నెంబరుగలఇల్లు(ఏదైతే తెన్ను ఆకబడి సూర్యాపేటకుకిరాయ నెల ౧కి రూ ౧౦ చొ. యివ్వబడియున్నదో)ను క్షాగోతువారు మ. చ. ౯ ౧-౫౩ ఫసరియగు స్వభాను ఆశ్వీజ బ౹ ౨ శుక్రవారము సాయంత్రము ౫౦. ౪ నుండి ౫౦ ౬ వరకు పై గృహమునకు విచ్చేయగలరు రిజిష్టరీఖర్చులు గృహముకొనినవారే భరించవలయును

ఇట్లు, గృహయజమాని,
టి. వి. లక్ష్మయ్య, తేక తూరుగిరి.

హైద్రాబాదు ఆయవ్యయ పట్టి

ఏనాడునూ విననట్టి అధికాదాయం!

1353 ఫసలీలో 13 కోట్ల ఆదాయం

వ్యయంపోగా 8లక్షల 78 వేలు మిగులును

౧౩౫౩ ఫసలీ సంవత్సరానికి హైద్రాబాదు ప్రభుత్వంవారు ఆదాయవ్యయం అంచెనా (బజెట్టును) సిద్ధముచేసినారు. అందలి సారాంశ మిట్లున్నది:—

౧౩౫౨ ఫసలీ ఆదాయంఅంచెనా ౧౧కోట్ల చిల్లర
౧౩౫౩ ,, ,, ౧౩ ,, ,,
౧౩౫౨ ,, వ్యయం అంచెనా ౧౦ ,, ,,
౧౩౫౩ ,, ,, ,, ౧౨ ,, ౯౩ లక్షలు.

౧౩౫౩ ఫసలీలో ముఖ్యమైన ఆదాయం పద్దులు

భూమిపన్ను	౩ కోట్ల	౭౫	లక్షలు
రైల్వేఆదాయం	౨ ,,	౫౧	,,
ఆబ్కారీ	౨ ,,	౪౫	,,
సుంకము	౧ ,,	౭౫	,,
అధికలాభం పన్ను		౫౦	,,
భోగాకుపన్ను		౪౬	,,
కాగితంనోట్లపై లాభం		౪౪	,,
వడ్డీ		౩౭	,,
అడవులు		౩౫	,,
బీరారు గుత్తా		౨౯	,,

ఇక ౧౩౫౩ఫసలీలో వ్యయముచేయుటకుగాను ఈ కింది ముఖ్యమగు మొత్తాలు ప్రత్యేకింపబడిన వివరాలు —

యుద్ధం	౩కోట్ల	౧౦	లక్షలు
విద్య	౧ ,,	౩౯	,,
బిల్డింగులు రోడ్లు		౭౬	,,
వైద్యం		౫౫	,,
బీదలకు అన్నదానం		౫౦	,,
మునిసిపాలిటీలు		౨౬	,,
నీటిపారుదల		౨౬	,,
గ్రామకోశా		౧౫	,,
వ్యవసాయం		౧౦	,,
పశుచికిత్సాశాఖ		౬	,,

ఈ అంచెనాలోని ముఖ్యవిశేషము లేమనగా—(౧) ఇదివరలో త్రైవార్షికపుఅంచెనాలను సిద్ధము చేయుచుండిరి. అదిఇప్పుడురద్దయినది. (౨)మూడుకొత్తమూలనిధులేర్పాటైనవి. అవేవనగా (అ) అంచెనా స్థిరీకరణనిధి (ఆ) యుద్ధానంతర వృద్ధినిధి (ఇ) ప్రాతిభూత్యసమన్వయనిధి (Securities adjustment reserve) (౩) కొత్తగా పొగాకుపన్ను, వనస్పతి నేయిమైనపన్ను విధించుట (౪) కల్లుసారా మొ౹౹ మత్తు ద్రవ్యాలపై నూటికి ౫౦ పాళ్ళు హెచ్చింపుపన్ను (౫) మొత్తం ఆదాయం ౧౩కోట్ల ౨లక్షల అంచెనా. ఇంతఆదాయం ఈరాష్ట్రచరిత్రలో ఎప్పుడున్నూలేదు. వ్యయం౧౨కోట్ల౯౩లక్షలు. మిగులు౯లక్షలు. వీటి వివరాలు ముందు తెలుపబడును-

---

బర్కత్ రాయి గారిని సుబేదారుగా చేసినారు.

* *

మ. ఘ. వ. నిజాంగారు సప్లైభాగ కమిటీలో ఇద్దరిని క్రొత్తగానియమించినారు. తిలావత్ జంగుగారికి బదులుగా జీకరాయారుగారిని మసాహెబ్ జంగుగారికి బదులుగా రహ్మతుల్లా వరీఫ్ (పూర్వపు తాలుక్దారు) గారుఏర్పాటైనారు. ఇదివరలోనియుద్దరు ముసలివారైనారు. అంబుచ్చే తాను. ఉద్యోగవిరామముపొందినారు- వారు చేసినసేవను మేము ప్రశంసాదృష్టిలో చూచుచున్నాము అని ఫార్సీలో వ్రాసినారు

...

తిండిసెలవుచిట్టీ అధికారిగా నియమితులైన హమీదుద్దీన్ అహ్మదుగా రిట్లు పత్రికలవారితో అన్నారు. తిండిసెలవుచిట్టీలు బాగాచేయుటకై త్రింరివిధానం అవసరం.

(౧) ఇద్దరియొక్క గణన పొరపాటు లేకుండా కావలెను.

(౨) ప్రతియిట్లో యుండువారి సమ్మకంగా లెక్కపడవలెను-

(౩) అనియమితర్వాత సెలవుచిట్టీ కార్డులను ఇవ్వవలెను ధాన్యంసప్లయి అగునా లేదా మొదలు చూడవలెను- జనులఆరోగ్యం చెడకుండునట్టి వేరేధాన్యం అలవాటుకూడా జనులు చేసుకొనవలసివస్తే చేసుకోవలెను- ఎట్లంటే బియ్యపుఅపావలు ఒకరికిస్తానమకొనుము, బియ్యం తక్కువైతే సగం బియ్యం మిగతసగం జొన్నలు లేకగోధుమలు లేక రాగులు, వీటితో సరిపెట్టుకోవలెను"

భవానివారి చండిక

ఈచిత్రమూప్రస్తుతము సుల్తానుబజారులోని రాయల్ సినిమాలో చూపించబడుచున్నది. ఈచిత్రము శ్రీయుత ఆర్. ప్రకాశ్ గారు డైరక్టరుచేసినారు, దీనిలో ఉత్తమోత్తమ నటీ నటులు తమతమపాత్రలను నిరుపమానముగా పోషించినారని చెప్పవచ్చును. ముఖ్యముగా శ్రీమతి కన్నాంబగారు మహాసాధ్వియైనట్టి "చండిక"పాత్రను పోషించినారు. చండికతనభర్తయగు ప్రచండుడేరాజు కావలెననుఆశతో పురగిరిరాజాధీశ్వరుడగు గిరిరాజునుచంపుటకు తనభర్తను ప్రేరేపించును. "స్త్రీబుద్ధి ప్రళయాంతకః" అను లోకోక్తి వృథాకాదు. అట్లు చంపబోయిన ప్రచండుడుపట్టుబడి యావజ్జీవకారాగారశిక్షను విధింపబడుట. స్వాతంత్ర్యప్రియురాలగు చండిక దీనిక్రప్రతీకారము తీసికొనుటకుగాను, సహజస్త్రీధర్మమునకు వ్యతిరేకముగానున్నప్పటికిని గిరిరాజును తనచాకచక్యమువలన తనయింటిలో బందీగాపెట్టుకొనును.

తనువాతమంత్రిభార్యయు కుమారుని తానే స్వహస్తములతోచంపుట ఇట్టిధైర్యసాహసికురాలు చండికపాత్రను శ్రీమతికన్నాంబగారు చాలాఅద్భుతముగానటించినది, శ్రీమాన్ గగ్గయ్యగారు సదామధ్యపానప్రమత్తుడైనట్టిగిరిరాజు పాత్రను, శ్రీమతి టి. లలితాదేవి వీరపత్ని పాత్రను, మరియు నూతనరువిశ్వం విజయేంద్రునిపాత్రను, చాలాభేషుగా పోషించినారని చెప్పవచ్చును. మొత్తముపైటి చారిత్రక చిత్రములు మన తెలుగులో అరుదు.

వంగదేశ క్షుద్బాధితుల సహాయార్థం

శ్రీయుతులు వి. రాజేశ్వరరావు గారు బి. త్రినాథులుగారు, శ్రీమతి లీలాదేవిగారు శ్రీమతి విలాసినీదేవిగారు, శ్రీయుత డి. లక్ష్మీనారాయణగారు. మ. నరసింహ్వారావుగారు ఈ క్రిందివిరాళములను తెలియజేయుచున్నారు.

౧వ అక్టోబరునాడు రెడ్డిహాస్టల్సహాయార్థం శాలలో విద్యార్థినీ, విద్యార్థులచే వంగదేశముకు సహాయార్థం జరుపబడిన వివిధ నాట్య కళాప్రదర్శనములు కృ లెక్కలవివరము ఈ దిగువనొసగబడినది:

మొత్తమురాబడి	౪౫౯-౩-౦
,, వ్యయము	౫౪-౩-౦
నిలువ	౪౦౨-౦-౦
ఇదివరకుప్రోగుచేసినవిధి	౧౯౭-౪-౦
మొత్తమునిధి	౬౦౦-౪-౦

"ఈ మొత్తము శ్రీయుత రామ[illegible] గారిద్వారా వంగదేశమునకు పంపనైనది."

"ఈకార్యక్రమమును జయప్రదముగా నెరవేర్చుటకు తోడ్పడినమహాశయులలో శ్రీరాజా బహద్దరు వెంకటరామారెడ్డి ఓ-బి-ఇ గారు, రాజా ప్రతాపగిరిజిగారు, శ్రీమతి పద్మజాదేవిగారు, ఆచార్యఓంకారుగారు అగ్రగణ్యులు. వీరుగాక పలువిధముల సహాయపడినవిద్యార్థినీ విద్యార్థులకున్నూ, స్వచ్ఛందసేవికా, సేవకులలో ముఖ్యముగా శ్రీనుతికమలాదేవి, శ్రీమతి ప్రమీలాదేవిగార్లకు మాహృదయపూర్వకమైన ధన్యవాదములు."

ఈ శు౹౹ నాడు హైద్రాబాదు సీతారాంబాగువిద్యార్థిసంఘమువారు తమచర్చ సంఘానికి శ్రీమల్ పట్నం రామానుజాచార్య ఎం-ఏ బి. ఎల్ గారినిపిలిపించిరి. వారుఅభిమానాత్రయం, మతభాషా దేశాభిమానములను గూర్చి చక్కని యుపన్యాసమును వినిపించిరి.

మరునాడు ఆదే చర్చసంఘములో పండిత శ్రీచిదిరెమఠం వీరభద్రశర్మగారి అధ్యక్షతములో శ్రీఆర్యేంద్రశర్మ ఉస్మానియా సంస్కృతాధ్యాపకులు సంస్కృతభాషాప్రాశస్త్యమునుగూర్చియుపన్యసించిరి. విద్యార్థిసంఘకార్యకర్త సంస్కృతములోను అధ్యక్షులవారిని ప్రార్థించిరి అధ్యక్షులువారు ఆదేశోరణిలోపడి సంస్కృతభాషలోనే ఉపన్యాసాన్ని అనర్గళధారాతో జాడించివేసిరి. సంస్కృతప్రొఫెసరు గారగు ఆర్యేంద్రశర్మగారు హిందీలో శాస్త్రము వ్రాసికొనివచ్చిన యుపన్యాసాన్ని చదివిరి, అధ్యక్షులు ప్పుడు ఉపన్యాసకులకోరికపై హిందీలో చక్కగా నుపన్యసించిరి. కార్యదర్శిగిర్వాణులలో వారికి కృతజ్ఞతలర్పించిరి.

* *

హైద్రాబాదుప్రభుత్వానికి ౧ కోటిఅప్పుకావలెనని ప్రకటించియుండిరికదా. ౯ అక్టోబరునాడు నియమితకాలములో ఒకకోటికామాకదా ౬ కోట్లఅప్పును ఇవ్వడుకొనవచ్చెను. వెటనే అనుకొన్నపని కడపవద్దనే అయిపోయినందున అప్పు లాతీసుకొనుటను ఆపివేసిరి.

బడిమూతబడినా పంతులజీతం సరిగా ముట్టుతుంది

బడిపిల్లలవృద్ధి ౮౦ నుండి ౨౫కు దిగినది!

(ఒ-వి) మధిర ౨౫-౧౨-౫౨

మీనవోలు మధిర తాలూకాకు చెందిన గ్రామము ఈగ్రామములో ఒక (ఇందాడి) బడి కలదు సుమారు రెండు సంవత్సరముల క్రిందట బడిలో ౮౦ మంది పిల్లలు చదువుచుండెడువారు ఆసంవత్సరము లో ఒక పర్యాయము నాజరుగారు యీగ్రామము నకు దయచేసి బడియొక్క అభివృద్ధిని చూచి సంతోషించి, రైతులకోర్కపైన రెండవపంతులు విషయమై ఆలోచించెదనని చెప్పియుండిరి కొన్నిమాసములకుపరి రెండవపంతులును యేర్పాటుచేయలేదు కాని పూర్వపంతులును మార్చివేసిరి వీరితరువాత ఇద్దరుపంతుళ్లు మారి ఇప్పుడున్నవారు మూడోవారు బడిపరిస్థితులు దినదినము దిగజారుచూ ప్రస్తుతము బడి రిజిష్టరులో ౨౫ పేర్లు మిగిలినవి ప్రస్తుతమున్న పంతులుగారు పైయిద్దరికంటే ప్రత్యేక సమర్థులు. వీరిసామర్థ్యమును బడిని తెరువకయే జీతము పొందుటలో చూపుతున్నారు యీపరిస్థితులవల్ల ౪-౫గురు పెద్దరైతుల పిల్లలు మాత్రమే ప్రక్కగ్రామమునకు వెళ్ళి చదువుకొన గల్గుచున్నారు మిగిలినవారు వ్యవసాయపనులు గొడ్లనుకాచుకొనుటలో పూర్వమువచ్చిన ఓనమాలనుకూడా మరచిపోవుచున్నారు

యీవిషయమై గ్రామప్రజలు ౬ నెలనుండి సంతకములతో పైఅధికారులకు మొరపెట్టుకొన్నారు. యీబడిసుమారు ౩మాసములనుండి మూయబడియున్నది

ఆంధ్రమహాసభ

అంధోలు తాలూకాసంఘపు ఎన్నికలు

నేడురాత్రి ౯ గంటలనుండి జోగినాథాంధ్ర గ్రంథాలయమున తాలూకాయందలి ప్రాథమిక సభ్యులసమిష్టి సమావేశము టి-రుద్రప్ప వకీలుగారి యధ్యక్షతనజరిగి ఈక్రిందివిధమున తాలూకా సంఘ కార్యకర్తల ఎన్నికలు జరుపబడెను.

శ్రీ పతిరావు వకీలుగారు అధ్యక్షుడు, దట్టా... రాయాగుప్త ఉపాధ్యక్షుడు, శెట్టిరావు వకీలు కార్యదర్శి, కందినాగయ్య సహకార్యదర్శి, సూ... గంటిచన్నప్ప కోశాధిపతి, మరియు ఆరుగురు కార్యనిర్వాహక సభ్యులును యెన్నుకొనబడిరి

'ఓం' ధ్వజము తీయుటకొరకు ప్రయత్నము

(ఒక విలేఖరి) సదాశివపేట ౭-౧౦-౪౩

ఇక్కడి ఆర్యసమాజప్రధాని శ్రీ శివరాం బాశెట్టిగారు యింతకుపూర్వము శ్రీ తాలూక్దారు గారికి విజయదశమి ఊరేగింపు ఓం పతాకముతో సహా తీసెదమని సూచనయిచ్చియుండిరి. మొన్న నే ౨౭-౯-౪౩ రోజుకి సరియగు రెండు గంటలకు శ్రీ తహసీలుదారుగారు, శ్రీ మదదుగార్ మాల్ గారు వచ్చేసిరి. శ్రీ బాశెట్టి శివరాంగారిని పిలిపించి శ్రీ తహసీలుదారుగారు విచారించిరి. ఈసంవత్సరము విజయదశమి ఊరేగింపు ఓంపతాకముతో సహా తీయుట ఎవరికిని వ్యతిరేకము కాదుగదా అని యడిగిరి. ఇందుకు ఆర్యసమాజము ప్రధాన్ గారు "శ్రీవారు గ్రామవాసులను మరియు పటేలు పట్వారీలను విచారించిన తమరికే తెలియును" అని ప్రత్యుత్తరమిచ్చిరి. శ్రీ తహసీలుదారుగారు, శ్రీ మదదుగార్ మాల్ గారు పటేలు పట్వారీలను మరియు స్థానిక సర్కారి ఉద్యోగులను మరి స్థానిక వివిధ సంస్థల కార్యకర్తలను విచారించిరి. ఎవరును వ్యతిరేకించకపోయిరి. శ్రీ తహసీలుదారుగారు, శ్రీ మదదుగారుమాల్ గారు లిఖితపూర్వకముగ వివిధ సంస్థలవారి వాఙ్మూలములను తీసుకొని సంతకము చేయించుకొనిరి. శ్రీవారు ఆజ్ఞయిచ్చుటకై నమ్మకమును పుట్టించిరి. కావున ఈసంవత్సరము విజయదశమి ఊరేగింపు ఓంపతాకముతో సహా తీయబడును అని ఆశగలదు.

రాయలసీమ కరువు

రాయలసీమ ఆంధ్రదేశములోని ఒకభాగము ౧ బళ్ళారి, ౨ కడప, ౩ కర్నూలు ౪ అనంతపురం, ౫ చిత్తూరు జిల్లాలు

అసలే ఆకలిబాధలో అలమటించుచున్న పేదజనానికి ఈకరువురోజులు దాపురించాయి కరువులేనిరోజులలో పేదవాడు కాయకష్టము చేసి ఆకలిపోవుటకు, నాలుగుఅణాలను సంపాదించి ఏపూటకపూటనో లేక ఏకొన్నాళ్లలో వండుకొని పొట్టలునింపుకొనేవారు

గోరుచుట్టుపై రోకలిపోటుఅన్నట్లు, మదరాసు రాజధానిలో వర్షములు లేక ఒక్కొక్కప్పుడు అకాలవర్షములవల్ల, నదులవరదలవల్ల, చేలకు విపరీతనష్టంరావడంవల్ల, పంటలనష్టంపరిశీలించి పన్నురిమిషన్ ఇప్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ దానిని గవర్నమెంటువారు ఒకకన్నుతోనైనా చూడలేదు. చేతులుకాలినవెనుక ఆకులు పట్టుకొన్న ప్రయోజనములేదు ఇప్పుడు రిమిషన్ ఇస్తే ఏమిలాభం?

మరియు ఈ యుద్ధపురోజులలో కంట్రోలు పెట్టుటవలన ఒక రాష్ట్రంనుండి ఇంకొక రాష్ట్రమునకుగాని, ఒకజిల్లానుండి ఇంకొకజిల్లాకుగాని సరకులు ఎగుమతిచేయుటకు కాకూడదు అనుచేతనే హెచ్చుజనసంఖ్యగల రాష్ట్రమగు బెంగాలులోనే రోడ్లమీద రోజుకు అనేక శవములు కనుపడుచున్నవి అందులో హిందూదేశమునకు పూర్వము ముఖ్యపట్టణమున్న హెచ్చు జనసంఖ్య కలిగినది కనుక నైజాములోనిప్రజలకు నాసమస్కారపూర్వకముగా మనవిచేసుకొనే విన్నపమేమనగా!

పైదేశములలోని ప్రజలకు మీరుసహాయముగా ధనమును పంపుచున్నప్పుడు, మనదేశములోని ప్రజలకు తప్పక సహాయముచేస్తారని నా దృఢవిశ్వాసము ఏనాడు ఈ కరవురోజులలో భారతీయులకు (ముస్లిమ్ కానీ, క్రిస్తవుడేకానీ, హిందువుడేకానీ) బాధపడుతూయున్నప్పుడు సహాయము చెస్తే ఐక్యతకాదా? బెంగాలులో ముస్లిములు హెచ్చు వారికిసహాయముచేస్తే మీరు సంతోషించరా? రాయలసీమలోకూడ ముసిములు ఉన్నారు, క్రైస్తవులు, హిందువులుఉన్నారే అటువంటి సందర్భములో ప్రతిముస్లీము, హిందువు సహాయము చేసుకొంటే అది ఐక్యతకాదు తిండిలేక మలమల మాడుతుయున్న ఆ బెంగాలు, రాయలసీమ ప్రజలకు లేగినంత ధనసహాయమున్ను, వస్తు సహాయమున్ను (తిరుబడిసరకులు) చేయవలసిందని నాప్రార్థన

వస్తురూపముగా పంపదలచుకొన్నవారు మీ గవర్నమెంటుకు సెలవును అడిగి, ప్రార్థించి, పైరెండు దేశములకు పంపి మీచేతనైన సహాయము చేయగలరు ఇదే నా నైజాంసోదరులగు ముస్లిములకు హిందువులకూ నా ప్రార్థన ధనమును మీ ఈగోలుకొండ పత్రికకుగాని, ఆంధ్రపత్రిక, లేక ఆంధ్రప్రభలకుగాని పంపి మీ ప్రేమను చూపింతురుగాక నమస్కారం

ఇట్లు, విధేయుడు
సత్తిరాజు రామచంద్రరావు
కార్యదర్శి, తాలూకా రైతుసంఘం.
భద్రాచలం (తూ. గో. జిల్లా) మదరాసు.

మల్లీహర్లు హత్యాకృత్యములు

కరాచి, సెప్టెంబరు ౨౮

నిన్నరాత్రి ౫౦మంది హూర్లు మీర్ పూర్ ఖాస్ సమీపమున ఒకగ్రామములోనికిపోయి వారెరో అలీమహమ్మదు మహాక్ అను జమీందారును, అతనిముగ్గురుకుమారులను మసీదులో ప్రార్థన చేయుచున్నప్పుడు తుపాకులతో కాల్చిచంపిరి

అలీమహమ్మదు అనునతడు పీరుపగారో అనుచరుడగు ఇమాంబక్ష్ సన్నారాని అనునతనిబంధువు ఇతడు ఇమాం బక్షును అరెస్టుచేయుటలో అధికారులకు సహాయపడియుండెను ఇమాంబక్షును పట్టుకొనగల్గుటకై ప్రభుత్వమువారు రూ ౫౦౦౦లు బహుమానమును ప్రకటించియుండిరి.

ఇంతవరకుహూర్లు ఈకుటుంబములో ౧౨ మందిని చంపివేసినారు

మదరాసులో గాంధిజయంతినిషేధము

మదరాసు, సెప్టెంబరు ౨౮

మదరాసునగరపు పోలీసుకమీషనరు భారతదేశరక్షణనియమములలో ౫౬వనియమము ననుసరించి అక్టోబరు౧తేదినుండి ౧౦తేదివరకు గాంధిజయంతి సందర్భములో సభలనుఊరేగింపులను జరుపరాదని నిషేధించినారు

మదరాసునగరంలో గాంధిజయంతిని జరుపుటకేర్పడినసమితివారుకూడా ఆదివారమునందు ప్రసిద్ధ పురుషులచే సభలయందు ఉపన్యాసముల నిప్పించు ఏర్పాటులను చేసియుండిరి

పరలోకం వున్నదా??

శ్రీ మదిగొండ మల్లికార్జునరావు గారు

ప్రతిమనుష్యుని జీవితంలోనూ ఒకప్పుడు గాక పోతే ఒకప్పుడు ఒక్కసారియైనా యీ ప్రశ్న కలగనివా రుండ రనుకొంటాను. అనేక వేల సంవత్స రాలనుంచి మనకు తెలుసుకోరాని సమస్యగా వుం డిపోయింది. విజ్ఞానం వృద్ధియైనకొద్దీ అనేక సందే హాలు దూరమైనాయి. కాని, ప్రతిమనుష్యునికి అత్యవసరమైనయీమూడు ప్రశ్నలు ౧ దేవుడున్నడా లేడా? ౨ పరలోకంవున్నదా లేదా? ౩. పాపం పుణ్యాంవున్నాయా? అనే యీ ౩ ప్రశ్నలకు సరి యైన సంతృప్తికరమైన సమాధానాలు మాత్రం రావడంలేదు.

"పరలోకం వున్నదా?" అనే విషయంమీద మనపూర్వుల్లు చాలాగ్రంథాలు వ్రాశారు. కాని, వాటిని వారు చూచివ్రాశారో, అనుమానించి వ్రా శారో, తర్కించి వ్రాశారో, వానిలో ఎన్ని ఎంతవరకుసత్యమో తెలుసుకోడంమాత్రంకష్టమే! ఈవిషయంమీద పాశ్చాత్యులు గూడా చాలా తీవ్రమైన పరిశోధనలు జరిపారు.

గావశతాబ్దం మధ్యనుండి నేటివరకు, "పర లోకమనేది ఒకటివున్నదా" అనే విషయం పా శ్చాత్యుల బుర్రలలో బాగా పనిజేసింది. అనేక మంది మహామహులు అఖండమైన పరిశోధనలు చేశారు సర్ ఆలివర్ లాడ్జి, సర్ విలియం క్రూక్సు, సర్ ఆర్థర్ కానన్ డైల్, ప్రొఫసర్ హిస్లాప్, లార్డు బాల్ఫర్, జంకిల్ హారర్, కేమిలీ ఫ్లెమరియన్, మొదలైనవారు తీవ్రమైన కృషి చేశారు.

"ఆ అక్రాసోకా అండ్ నేచర్ ప్రాబ్లముస్", "మి స్టీరియస్ సిక్ పోర్సెస్," "బియాండ్ సికెన్స్" "సైకికల్ హ్యూమన్ ప్రోగ్రెస్" "హ్యూమన్ పర్సనాలిటీ" మొదలైన అత్యుత్తమగ్రంథాలు వారి వారి స్వానుభవాలమీద వ్రాయబడ్డవి.

పరలోకమనేది వున్నదనీ, ఇక్కడ మరణిం చినవారిఆత్మలు ఆపరలోకంకెళ్లుతవని ఆఆత్మలను పిలువగలశక్తి గలవాడు పిలిస్తేవచ్చి [illegible] మీడియం ద్వారా మాట్లాడుతవని వీరిసిద్ధాంతం. ఈఆత్మలనే [illegible] స్పిరిట్లు అంటారు. సామాన్యంగా ఒక స్త్రీని (నిమిత్తమాత్ర) మీడియంగా కూర్చో బెట్టుతారు. ఆ ఆత్మను ఆమీడియంమీదకి ఆహ్వా నిస్తారు. అపుడు ఆ ఆత్మ తను ఒకరికున్నప్పటి సం గతులన్నింటినీ చెప్పుతుంది, కొంతమంది మీడి యంలేని వ్రాయించగల శక్తిగలవాళ్లుగూడా వుంటారు. దానినే ఆటోమాటిక్ వ్రాత అంటారు. మీడియంకు రాని భాషలోగూడా గబగబా మీడి యం వ్రాయగల్గుతుంది. ఇంతకంటే చిత్రమైన విషయం Materialisation అనగా చని పోయిన మనిషియొక్క ఆకారమే మనకు కనిపించి మాట్లాడుతుంది.

ఇట్లాంటి ప్రదర్శనాలు అనేకం ప్రదర్శింపబడ్డ వి, శీరిల్లో చాలగొప్పవాడు 'కీరో' ఈతను ప్రపంచమంతటా తిరిగి అనేకవేల ప్రదర్శనాలను జరిపాడు. పలాడినో అనే ఇటలీదేశపు స్త్రీ గూ డా యిట్లాంటిప్రదర్శనాలను చాలాజరిపింది, ఆమె తన సమీపంలోవుండేవస్తువులు పైకిలేచి తిరిగి క్రింద పడేవి, ఈమెద చనిపోయిన మనుష్యులనుగూడా Materialisation చూపించి మాట్లాడే ట్లు చేసేవి.

ఒకసారి అమెరికాదేశపు కోటీశ్వరుడైన డేవిస గారు యీమెను పిలిచి ప్రదర్శనా చేయుమ న్నాడు. డేవిసుగారు అతనిస్నేహితులతో ఒక బల్లమీద కూర్చున్నాడు. పలాడినో ఏదోప్రార్థన చేస్తూ నిలబడింది వెంటనే గదియంతట యీటి [illegible] ఎక్కడినుండో రెండు మెరుపు తీగల వంటిరేఖలు డేవిసు ఉన్న బల్లమీద పడినవి. వెంటనే అబల్లలేచి డేవిసుమీదపడి నొక్కడం ప్రారంభించింది. ఎ తేసేంది బలవంతంగా లాగి నారా లేదు, చివరకు పలాడినోను సమాధిస్థితి నుండి లేపినపిదప ఆబల్లయిదకు వచ్చింది.

మార్క్విస్ టొర్ గౌడుగారు తన అనుభవ ములోని ఒకవిషయమును వ్రాశారు తన వివా హము జరిగినపిదప ఒక కొండమీద కొద్దికాలము సుఖముగాన్నుండసాగలదు ఒక బంగళా అద్దెకుతీసుకొ న్నాడు. అబంగళాలో ఎవరూ అద్దెకువుండరట కాని కారణమేమిటో తెలియదు. వీరు దానిలో ప్రవేశించినతర్వాత రెండుమూడుసార్లు గొప్ప విక టాట్టహాసము వినిపించింది, వారు చాల భయపడ్డా రు. ఎక్కడా మనుష్యసంచారమైనా లేనపోటు అన్నదని ఎవరో వారికి అడుగుకొట్టుట [illegible] అనాటిరాత్రి ఒక ప్రేతశరీరం [illegible] వెళ్లిపోవుచని చెప్పినదట, [illegible] మరుసటిరోజు ఉదయమే వారికారు [illegible] కొండని అతనికి చాలదెబ్బలు తగిలినవి [illegible] ఉంచినది.

ఒకసారి కీరోగారిదగ్గరకు ఒకవైద్య యింజ్ జనీయర్ బ్రతుకులతాడువచ్చి తన గొప్పతనం చెప్పుకొని సహాయం చేయవలసినదిగా ప్రార్థించా డు. ఇతనిస్నేహితుడైన జిమ్ అనేవాడు [illegible] తన సుప్రేమించిన ఆపంగినాతనిని జిమ్ హత్యచే సుకోవడం, అనాటినుండి ప్రతిరోజూరాత్రి వేళ తాను యింజనుతడి నేటపుడు స్విచ్ తనం తట అదే ఎక్కువవ్వుతుందన్నీ జిమ్ ఇంటిక దగ్గర

వంపులో బంధింపబడే స్థితి కలుగుతుందనీ. ప్రమాదం కలిగేటట్లున్నది కాబట్టి సహాయం చేయవలసినదిగా చెప్పి వెళ్ళిపోయినాడు. మరు సటిరోజే మిన్నెసొటా ఎక్స్‌ప్రెస్ అనంప్రమాదం తల క్రిందులైనట్లు కీరోగారికి వార్త వచ్చింది.

ఒకసారి కెసిల్ హాల్ అనేవాడు ఒకగొప్ప ప్రదర్శనం జరుపుతున్నాడు. ఆప్రదర్శనం చూప డానికి కీరోగారుకూడా వెళ్ళారు. సాయం త్రం ౭ గంటలు కావడంతోటే కెసిల్ హాల్ ప్రదర్శనం ప్రారంభించాడు, ఒక్కసారిగా ఏకోటక తెరలాగా కీరోగారికళ్లకు కనిపించింది దానిలో తనతండ్రిగారి స్వరూపం ప్రత్యక్షంగా కనిపించింది. "నాయనా! నేనే నీతండ్రిని" అని చెప్పటం స్ఫుటంగా వినిపించింది. కీరోగారు ఆశ్చర్యపోయినాడు అనేక సంవత్సరాలక్రిందట చనిపోయిన తనతండ్రి యిక్కడికి ఎలావచ్చారు "తండ్రీ! నిన్ను గుర్తించాను కాని, నీవుయిక్క డికి ఎట్లావచ్చావు?" అని కీరో అన్నాడు. తర్వాత చాలసేపు సంభాషించుకొన్నారు. యీవిధంగా చనిపోయిన వ్యక్తి ప్రత్యక్షంగా కనిపించి మాట్లా డేకిరణం (Materialisation) (సిద్ధి) అని అంటారు

ఈవిషయాలన్నీ చూస్తే పరలోకం ఒకటి వున్నదనీ, దానిలో చనిపోయిన వ్యక్తి ఆత్మలుం టాయనీ, చేతనైనవాళ్లెవరైనాపిలిస్తే అవి మనదగ్గర కు వస్తాయనీ, తెలుస్తున్నవి. కాని, యిది ఎంత వరకు సత్యం? నిజంగా పరలోకంవున్నదా? అనేదే సమస్య! పైవిషయాలను బట్టిచూస్తే ఆపరలోకం క్రైస్తవుల పరలోకంగావుండగాని హిందువులదిగా కనపడదు. లేక హిందువులు స్వర్గం, నరకం రెండు న్నాయనీ, చనిపోయినవారు రెంటిలో దేనోదొక దానికిపోయి కష్టసుఖాలనుభవించి తిరిగి జన్మిస్తా రని నమ్ముకున్నారు కాని క్రైస్తవులు అంత్య దినం అనగా జడ్జిమెంట్ డే వాద నమ్మికతో, అంత వరకూ యీచచ్చినవాళ్ళ ఆత్మలు పరలోకంలో కనిపెట్టుకొని వుంటవని, తర్వాత శాశ్వతంగా స్వర్గమో నరకమో సంపాదించుకుంటుందని నమ్ముతారు పైన ఉదహరించబడిన పరలోకం క్రైస్తవుల నమ్మికకు అనుకూలంగా వున్నదిగాని, పునర్జన్మ నమ్మే హిందువులకు అనుకూలంగా లేదు యీమ మిక్కి లి, స్వర్గానికి అధికారు లున్నారుగదా, ఎవరైనా వచ్చినవరకు ఆత్మలను పిలిచిన వెంటనే ఆఅధికారులు భూలోకంమీదకి విచ్చలవిడిగా పం పిస్తుంటారా? యీమిడియం లమూచి ఆ అధికా రులకేమైనా భయమా? అదిగాక, ఆత్మ పంచ భూతాత్మకమైన భౌతిక క్రియలను చేయ గలదా? మాట్లాడుట చూచుట మొదలైనవన్నీ ఆయాతన్మాత్రలకు సంబంధించి నవి, ఆత్మ వీటిలోసంబంధంలేకుండా నిర్లిప్తంగా వుంటుంది చచ్చినతర్వాత వీడు నాకొడుకు, వీడు నాతండ్రి అనే ప్రాంతివుంటుందా? అదీకాక, కొడుకుతో మాట్లాడాలనివున్న తండ్రిగారి ఆత్మ, ఎవరో మీడియం పిల్చిందాకావుండకపోతే తనం తటతాను ఏమీ రాలేకపోయాడు, చూప గల్గుతూ, చేయగల్గుతూ, వినగల్గుతూవున్న యీ గాలిలో ప్రేలాడే ఆత్మకు కండ్లూ, నోరూ, చెవులూవున్నాయా? వుంటే కష్టసుఖాలనుగూడా అనుభవిస్తుంటాయా? అయితే బ్రతికినప్పటికీ చచ్చినప్పటికి వ్యత్యాసమేమిటి? యివన్నీ నిమ్మ ళంగా ఆలోచిస్తే యీవిషయం లోఅనేక అనుమా నాలు స్ఫురిస్తాయి అయితే యీ మిడియములు చూపించేదంతా ఏమిటి? ప్రత్యక్షంగా చనిపో యినవారిని మనకళ్ళకు చూపిస్తూ, వారిసందేశాలు అందిస్తున్నారుగదా?

అయితే యిక్కడ ఒక్కవిషయం మాత్రం చెప్పవలసివున్నది పరలోకానికి, యీవిషయా లకూ ఏమీ సంబంధంలేదు యీ పనులద్వా రా పరలోకంవున్నట్లు రుజువు చేయడానికి వీలు లేదు. యీపనులన్నీ "సంకల్పశక్తి" "Will power" మీద ఆధారపడివున్నాయి అవిమ యాన్ని మరోసారి వివరిస్తాను. సంకల్పశక్తి వలన తీవ్రమైన అనేక పనులు చేయవచ్చు. యీపనులుగూడా అట్లా చేసేవే అట్లా రుజువు చేయడానికి అనేక కారణాలు చూపవచ్చు కాబట్టి యీ Materialisation, Telepathy, clairvoyance clairaudience [illegible] పరలోకానికి [illegible] అసలు సమస్య పర [illegible]

"బాంబే సెంటినల్" సంపాదకుని విజయము

బొంబాయినగరమునుండి ప్రకటితమగుచుండు "బాంబే సెంటినల్" అను ఇంగ్లీషుదినపత్రిక యొక్క సంపాదకుడగు బి. జి. హార్నిమన్ గారిపై కోర్టుధి క్కారపునేరము ఒకటిఅలహాబాదు హైకోర్టులో తేబడగా, ఆహైకోర్టువారు విచారణచేసి బొంబా యిలోనున్నను బ్రిటిషుపౌరుడుకాబట్టి హార్నిమన్ గారికి సమ్మనుపంపించిపిలిపించి ఆఅభియోగమును విచారణచేయుటకు తమకోర్టుకు అధికారముకలద నిఆహైకోర్టు న్యాయమూర్తులు తీర్మానించిరి.అదే ప్రకారము పంపించిన సమ్మనును బొంబాయిరాజ ధానిమెజస్ట్రేటు, బొంబాయినగరపు పోలీసుకమి షనరును అమలుచేయబోగా, హార్నిమన్ గారు బొం బాయి హైకోర్టులో ఆప్రతివాదము పెట్టుకొనిరి. బొంబాయిలోనున్నవారికి సమ్మను పంపుటకు అలహాబాదు హైకోర్టుకు అధికారములేదనివారు వాదించిరి బొంబాయిహైకోర్టువారు ఆవాదమును, ఎకటవాదమును కూడ విని హార్నిమన్ గారికిఅను కూలముగా తీర్పునిచ్చిరి.

ఈవిధముగా హార్నిమన్ గారు గెలిచినందుకై బొంబాయినగరములో సెప్టెంబరు ౨౭ తేదీన "భా రతదేశపు పత్రికోపజీవులసంఘము"యున్ను, "అఖిల భారతదేశపు పత్రికాసంపాదకుల మహాసభ" యొక్క బొంబాయిరాష్ట్రశాఖయున్ను హార్ని మన్ గారిని అభినందించుటకై ఒకసభను జరిపినవి

ఆసభయందు "బాంబే క్రానికల్" అను ఇంగ్లీ షుదినపత్రిక యొక్క సంపాదకుడగు యస్. ఏ బ్రేల్వీగారు హార్నిమన్ గారినభినందించు తీర్మాన మును ప్రవేశపెట్టిరి. ఆతీర్మానములో బొంబాయి హైకోర్టులో హార్నిమన్ గారి విజయమునకు అభి నందనము తెలుపబడినది. హార్నిమన్ గారుపత్రికల స్వాతంత్ర్యమును, వ్యక్తిస్వాతంత్ర్యమును కాపా డుటకై ధైర్యముతో పోరాడి విజయమునందినారని మెచ్చుకొనబడినది

ఈతీర్మానమునుగురించి ఉపన్యసించుచు బ్రె ల్వీగారు ఇండియాలోను ఏపత్రికయొక్క సంపా దకుడుగాని హార్నిమన్ గారియంత ఎక్కువగా కోర్టులదృష్టికి రాలేదనిరి వారిపైతేబడిన అభియో గములన్నిటిలోను హార్నిమన్ గారేగెలిచిరని బ్రె ల్వీగారుచెప్పిరి తనప్రతివాదులలో లోపమెక్క డనుండెనో తెలిసికొనగల్గుటలో హార్నిమన్ గారికి గలనేర్పువల్లనే వారికి విజయముకలిగెననిరి- హార్ని మన్ గారునకీలైనచో చాల బాగుండియుండెడి దనిరి

మరికొందరు హార్నిమన్ గారిని ప్రశంసించిన తర్వాత హార్నిమన్ గారు సమాధానవచనముల నుచెప్పిరి. "హిందూస్థాన్ టైమ్సు"పత్రికకు చెందిన దేవదాసు గాంధిగారిపై కోర్టుధిక్కార నేరమును ఋజువుపరచి అలహాబాదుహైకోర్టువారు ఆయనను జెయిలుకుపంపిరి ఔధ్ చీఫ్ కోర్టువారు "సింధు ఆబ్జర్వరు"అను పత్రికయొక్క సంపాదకునికి రూ ౫౦౦ జుర్మానానువిధిం చిరి ఆవిధముగా అలహాబాదుహైకోర్టువారు తనను విచారణ చేయదలంచగా తనమీదట్టిని గార [illegible] నధికారములేదని ఆక్షేపించితిని, [illegible] ములో [illegible] హార్నిమన్ గారుచెప్పిరి [illegible] లో ప్రివికౌన్సిలు తనవాదమునకు అనుకూలమైన ఒకతీర్పునిచ్చియుండెను. దేవదాసుగాంధిగారి విష యంలో అభియోగమును విచారణచేయుటకు ఆ కోర్టుకు పరిప్రదేశపునారగు దేవదాసు గాంధిగారి పైఅభియోగమును విచారణచేయుటకు అధికార మున్నదాయని ఆక్షేపించన్నచో సర్ తేజబహా దూర్ సప్రూగారవంటిగొప్పవకీలు దేవదాసు గాంధి గారి కేసును ఎప్పుడువాదించియుండిరో తెలుసుకో చుటచేసినచో ఆకోర్టువారి ప్రివికౌన్సిలు తీర్పులో అవ [illegible] తెలుపబడి [illegible] పరిశీలనయొక్క [illegible] విచారణను చేయుచున్నట్లు తెలిసెను [illegible]

'హితవాద' పత్రికా సంపాదకుని తెగింపు

విలేఖకుని పేరు విలాసములను బయటపెట్టి నిరాకరించుట

నాగపూరు, సెప్టెంబరు ౩౦

మధ్యరాష్ట్ర ప్రధాననగరమగు నాగపూరులో "హితవాద" అను పత్రిక గలదు. ఆపత్రిక యొక్క ఒక సంచికలో, షేర్ అను ఐ.సి.యస్. అధికారి రాజీనామానుగురించి ఒక వార్త ప్రకటించ బడినది. అందలిసమాచారము ఎక్కడనుండి తెలిసినదో తెలియబరచవలసినదని మధ్యరాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఆపత్రిక సంపాదకుడగు ఏ.డి. మణిగారికి భారతదేశరక్షణ నియమము అలో ఒకనియమమననుసరించి ఆజ్ఞ నొసగినారు. అందుకు సంపాదకుడగు మణిగారు ఆవార్త వ్రాసిన విలేఖకుని పేరును, విలాసమును తెలుపజాలననియు, అట్లు తెలుపుట విశ్వాసద్రోహ మగుననియు సమాధానము నిచ్చిరి.

* *

సెప్టెంబరు ౨౯ తేదినాడు అఖిల భారతీయ పత్రికా సంపాదక మహాసభయొక్క మధ్యరాష్ట్రశాఖ వారు "నవభారత్" పత్రికయొక్క సంపాదకుడగు రా. గోపాల్ మ్హాపేశ్వరిగారి అధ్యక్షతనసమావేశమై ఏపత్రికవారుగాని తమకు ఏవార్తగాని ఎక్కడినుండి తెలిసినదో బయటపెట్టుట ప్రజాక్షేమమునకు వ్యతిరేకమనియు, మధ్యరాష్ట్రప్రభుత్వమువారు 'హితవాద'పత్రికాసంపాదకుడగు ఏ.డి. మణిగారికిఅట్టిఆజ్ఞ పంపుటనిరసించదగినపనియనియు ఒకతీర్మానమును చేసిరి. పత్రికా సంపాదకుడుఅట్టి వార్తను ప్రచురించినందులకై బాధ్యతనంతయు తానే వహించుటకు సిద్ధముగా నుండగా విలేఖకుని పేరునడుగుట పత్రికవారల మర్యాదకు భంగకరమనియు, ప్రభుత్వమువారు సూచించినయట్టివార్తను ఆపత్రికలో ప్రకటించుట ప్రజాక్షేమమునకుముఖ్యమేగాని, ఆ వార్తను పంపినవారిపేరు మున్నగువాటిని బయటపెట్టుట ప్రజాక్షేమమునకు భంగకరమనియు సభవారు తీర్మానించిరి.

ఆదిమనివాసులు

ఎల్విన్ ఫాద్రీగారు భారతదేశం ఆటవికులను గూర్చి పరిశోధనచేసినప్రముఖులు. వారు హైద్రాబాదునగరము గతవారం ఆటవికులనుగూర్చి యుపన్యసించిరి. గౌ॥ గ్రిగ్సన్ రెవిన్యూ మంత్రిగారు అధ్యక్షతవహించి యిట్లనిరి — భారతదేశములో ఆటవికజాతులు చాలాకలవు. హైద్రాబాదు రాష్ట్రములోనే అనుమానమంది గోండులు చెంచులు కోయలు భిల్లులు మున్నగువారున్నారు. ఎల్విన్ గారు భూమిజన సేవామండలిఅనునది స్థాపించినారు. దానికి సహాయం చేయవలెనని ఆదే క్షణము లో అచ్చటనున్నపెద్దలతో గౌ॥నవాబుసాహెబు ఛత్తారీ ప్రధానమంత్రిగారు౧౦౦౦రూ॥ ఇతరులు ఇట్లే కొద్దిగాగొప్పగా చందావేసిరి. ౩౦౦౦రూ॥పట్టీ అయ్యెను.

ఎల్విన్ గారిట్లుపన్యసించిరి — "బెంగాలులో నుండివచ్చుచో అబ్బుసకొట్టుకంటున్నారు. కాని అడవులలో కూడులేక చచ్చి చివికిచెడి నాశనం అయ్యే క్షేమజీవులను ఎవరడుగుచున్నారు. వారి ఆయుర్దాయం ఎంతెక్కువకూడా లేదు. ఆటవికులు దినదినం క్షీణించిపోతున్నారు. హిందూస్థానంలో తెకోట్లమంది ఆటవికులున్నారు. హైద్రాబాదులో ఉన్నవారిలో ఎక్కువమంది ఆదిలాబాదులో ఉన్నారు. అసలు నిజమైన స్వదేశీయ దిటంటే వీరే! వారుఒకకాలము రాజ్యాలు చేసిరి. ప్రముఖులుగానుండిరి. ఇప్పటికి నాగపూరు సూబాలోనిభాగాన్ని గోండువాడా అని అంటూవచ్చినారు. వారుఅమాయకులు, మేదకులు. పిల్లలవంటి వారు. ఆ రీనిపిల్లలవలెనే తప్పులసైరించి ప్రేమించవలెను. మేము భూమిజన సేవాసంఘాన్ని స్థాపించినాము. వారికిబాగా జీవనపద్ధతులను ఎం స్వాతంత్ర్యమును భంగపరచకుండా నేర్పుటయే దానియుద్దేశము. ఆఫ్రికాదేశములోని ఆదిమనివాసులు ఘోరము గాహింసించి ధ్వంసముచేసినారు. అట్టిరంగాలు ఈదేశములో జరుగకూడదు కోరుతాను. ఆటవికులన్నభేమించేరు నినిఒక జంతుశాలలో ప్రదర్శనార్థం పెట్టజూతురని ఒక అపవాదమున్నది. అదితప్పు. నాగరికులకే నాగరికతనేర్పించే అవసరం వచ్చిందిక దా! యూరోపులోనియుద్ధం ఏ గిరకు యుద్ధము ? అట్టివిమాయ మైనవాడు హిందువులలో అంటరానితనం మాయమైనవాడు నాగరికతనే సంస్కరించినవాడు ఆటవికులబుద్ధులనుమార్చుటకు ప్రయత్నం చేయవచ్చును. ఆటవికులకు వారిజీవన స్వేచ్ఛగా చేయకొనుటకు సౌకర్యాలు కలిగించండి. రాజకీయవేత్తలు, శాసకులు ఇందు దఖలియ్యవలసిన పనిలేదు.

ప్రపంచముపై ఆంగ్లేయుల, అమెరికనులఆధిపత్యము

మాంచెస్టర్, సెప్టెంబరు౨౯

"ది గ్రేట్ ఇల్యూషన్"అను ప్రసిద్ధమైన గ్రంథమును రచించినవారగు సర్ నార్మన్ ఏంజెల్ గారు అమెరికాలో ఒకసంవత్సరమునకుపైగాఉండి ఇటీవలనేతిరిగివచ్చినారు. వారుప్రపంచముపై ఒకవిధముగఆంగ్లేయులు, అమెరికనులుకలిసి ఆధిపత్యము పొందుటవల్ల శాంతియుండగలదని తానునమ్మెనని చెప్పినారు.

"ప్రపంచము పెట్టుబడులు ఆధిపత్యమువహించుట అనిన ప్రపంచజనులకు ఎంతఇష్టముకాదో ఆంగ్లేయులుఅమెరికనులు ఆధిపత్యము పొందుటయు అంతేఇష్టముకాదు. కాని ప్రపంచమంతటను శాంతిఏర్పాటుచేయుటకు ప్రారంభించవలెననిన, ఆంగ్లేయులు, అమెరికనులు ఒకరిహృదయమునుఒకరు అర్థముచేసికొనుచు పరస్పరసహకారము చేసికొనుచుండుట ఆవశ్యకము. అది కదినతరాత్మకమనము రష్యాను, చైనాను, ఇతరసంయుక్త రాజ్యములను, తర్వాతశక్తిగల ప్రపంచదేశములనుకూడ చేర్చుకొనుటకై మనము సర్వశక్తులను వినియోగించవలెను"అని వారుచెప్పిరి.

బెంగాలులో ఆకలిచావులు

బెంగాలురాష్ట్రములో కూడులేక జనులుమల ఎలమాడి విలవిలతన్నుకొని గిరునతిరిగి చట్టుకొనిపడి వీధులలో చనిపోవుట ఏమిచ్చితక్కువ కాలేదు. డాక్టరు ముఖర్జీ ఇటీవల ఇట్లన్నారు పల్లె పట్టుకు కంటనే ధాన్యం పంపవలెను. ఇదిచేయకుంటే ఇక ఒక వారములోపల బెంగాలుగతి మహాదుర్గతియగును. ప్రభుత్వము దానినిరక్షించవలెను. ఈ సమస్య యుద్ధసమస్యవలె చాలాముఖ్యమైనదిగా భావించండి. అప్పుడేమైనా ఆధారంపోతుంది అని ఆయన పోయినాడు. కలకత్తాలో శనివారము ౭౨మంది ఆకలిచావులచచ్చిరి. ఆదివారం ౯౨ మంది ఆస్పత్రిలోనే చచ్చిరి. వీధులలో గిరునతిరిగి చావుకుసిద్ధపడి కూలబడినవారిని ఎక్కించుకొని ఆస్పత్రులలో చేర్చుటకు ౨౦ మోటరుబస్సులను ప్రభుత్వమువారు తయారు చేసిపెట్టినారు. బెంగాలులోని ఖుల్నా అనేపట్నంలో ఎన్నిరూపాయిలుపట్టుకొని ఎవరికాళ్లుపట్టుకొన్నా ఒక్కబియ్యంగింజకూడాదొరుకుట లేకుండాపాయెను. ౧౦దినాలనుండి ఆపట్నానికీ గతిపట్టింది.

చాందుపూరు పట్నంలో కోర్టుఆవరణంలో ఒకఆకలిచావుఅయినది. ఆఫీసుగ ౨౪గంటలవరకం దేనుదిగింది. పరీదుగంజలో ౧౫ మంది శవాలని ప్రాంగణమందిరి. మాణిక్‌గంజ్ రామచంద్రాలని రంనుండిచచ్చిరి. బ్రహ్మణబరియా పట్నంలో దినం మూడుమందినరకు చస్తున్నారు సోమవారంనాడు హిందూసత్కారసమితి రు ౧౫౭శవాలను ప్రేతసంస్కారంచేసిరి. చాందుపూరులో రైల్వేలైను పొడుగున ఆకలిచావుల పీనుగలు పడినవి. కోమిల్లాలో బియ్యంగింజలు దొరకవు ౨ మంది చచ్చిరి. కట్టెలధరచాలా పెరిగినందున హిందూశవాలను పూడ్చిపెట్టుతున్నారు

చందా వివరాలు
సంవత్సరము చందా 6 పది రూపాయలు
ఆరునెలలకు „ 3-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా కల్దారు
విడి ప్రతిక ౦-౧-౨
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 4
Published on every Monday and Thursday Hyderabad Dn
11 - 10 — 1943

రేషన్ పట్నాలలో మొదలగును

హైదరాబాదు ప్రభుత్వమీ విధంగా ప్రకటించుచున్నది.

యుద్ధానికారణాలచేత ధాన్యం ఇట్టిలధరలు పెరిగిపోయినవి. ఏమి ప్రయత్నం చేసినా ధరలు తగ్గకపోయెను. ధరల కంట్రోలు (నిరోధం) ఏర్పాటు చేయుట ఉచితమని తోచెను. ఇంతలో బెంగాలులోని ఘోరపరిస్థితులనుబట్టి మరల ఆలోచించుట అవసరమయ్యెను. ధాన్యం పండించేవారికంటే వ్యాపారులు ఎక్కువగా ధరలు పెంచి లాభాలు పొందుతున్నారు. కంట్రోలు పెట్టినను ధనికవర్గంవారు ఎక్కువ వెలకం ఇచ్చుకొంటారు. ఫలితం ఏమనగా కొందరికి తిండికి ఇబ్బంది, కొందరికి సమృద్ధి. అందుచేత హైదరాబాదు ప్రభుత్వంవారు రెండు ఆలోచనలు చేసినారు. (౧) ధాన్యం అందరికిని సమానంగా దొరకేటట్లు చేయవలెను. (౨) మనకు మిగిలిన ధాన్యం ఇతరరాష్ట్రాలకివ్వవలెను. హైదరాబాదు సంస్థానానికి బియ్యం గోధుమలు, కిరోసిన్ బహు లేను దిగుమతి చేయవలెను. అందుకు ... లేకుండా చేయవలెన హిందూస్థాన్ లోని భాగాలన్నీ పరస్పరం ఆధారముపై ఉండవలెను. అఖిల భారత భోజ్య ధాన్యసభ ... జరిగిన దానిలో హైదరాబాదు ప్రభుత్వం ... సంస్థానానికి మిమ్ములను ... అవసరమో సంస్థాన ప్రభుత్వమే నిర్ణయించునని చెప్పినది. ఇప్పుడు ప్రభుత్వం ... రాష్ట్రంలో ... ధాన్యం ... చేయుచున్నారు. ... పట్టణాలలో ... నగరాలలో ... ధ్యభోజ్య వస్తువులను రేషన్ చేయనున్నారు. మంత్రిసభ (బాబ్ హుకూమతు) యొక్క ఉపసంఘము దీనిగూర్చి ఆలోచించుచున్నది.

ము.ఘు.వ. నిజాంగారి ఫర్మానుప్రకారం ... న్యూ ఆధీనంలో సప్లయిశాఖ అను క్రొత్తశాఖను స్థాపించినారు. దానికొక డైరక్టర్ జనరల్ నియమించబడినారు. అతను నవాబు ఫజలుల్లాగారు. అతనిక్రింద ఒక డైరక్టరుంటాడు. అతను భోజ్యములకొనేవాడు. రేషన్ డైరక్టరు మరొక దేశాన్ని ... ట్టలకు ... నియమింపబడినాడు. ధాన్యం ఒకచోటినుండి ఇంకొకచోటికి పోవుటకుగాను ఒక స్టేట్ ట్రాన్స్పోర్టు కంట్రోలరు కూడా నియమింపబడినాడు. ... హైదరాబాదు రక్షణశాసనమును ప్రయోగించి ధాన్యం బాగా నిలవచేసినవారిని పరిహాసములో దొంగలనగా ధాన్యం దాచిపెంచేవారిని పట్టి శిక్షింపనున్నారు. వ్యవసాయకులతో అధికారుల ద్వారా ఎక్కువ సంబంధాలు చేయబడును. ధాన్యానికి వీలుంటే బట్టలకు రేషన్. ... హైదరాబాదునగరములో తర్వాత గుల్బర్గా, ఔరంగాబాదు, జాల్నా, వరంగల్, నాందేడు పట్నాలలో అనగా ౧౫౦౦౦ మందికంటే ఎక్కువమంది యుండే పట్నాలలో ఏర్పాటు చేయబడును. దీనికిగాను సలహాసంఘాలను స్థాపించనున్నారు. అక్టోబరు నెలాఖరిలో వీరి మొదటి సమావేశమగును.

ఆంధ్రభవనం ౧౦౦౦౦ వసూలు

భువనగిరి ...

... ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ కొండ వెంకట రంగారెడ్డిగారు శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు జిల్లాసంఘ కార్యదర్శులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి మొదలగువారు నల్లగొండ ముఖ్యస్థానము జనగాం, హుజూరునగరము, మిర్యాలగూడెము సూర్యాపేట మొదలగు తాలూకా కేంద్రములందు ఆంధ్రభవన నిర్మాణనిధికై చందాలకు ... ఇదివరకు పదివేలు ... వసూలు ... జిల్లాపర్యటన పూర్తి చేసికొని ... హైదరాబాదు ... నారు.

ఇట్లు
విధేయుడు
ఆరుట్ల రామచంద్రారెడ్డి
జిల్లాసంఘ కార్యదర్శి

హైదరాబాదు రేడియో

తెలుగు కార్యక్రమం

రోజూ ... నుండి ... వరకు తెలుగులో వార్తలు

మంగళవారం ... అక్టోబరు ... నుండి ... వరకు వ్యవసాయము పురుగులు శ్రీ బి.వి రమణారావుగారు—

శనివారం ... అక్టోబరు ... నుండి ... వరకు "తెలుగునాటకము" శ్రీ డి. దుర్గాచలంగారు—

మంగళవారం ... అక్టోబరు ... నుండి ... వరకు హిందూదేశములో ... శ్రీ అవ్. సుబ్బారావుగారు—

పైతేదులలో రికార్డుల గీతంగూడా ఉండును—

హెచ్. ఇ. హైదరాబాదు ప్రధానామాత్యులు ఫసలీ ... సంవత్సర సందేశమును ఇట్లు ప్రకటించినారు— మరొకమారు దేశములకు ... మున్ను ... ప్రభువుగారికి ప్రజలకు క్రొత్తసంవత్సరము ... ఆగుగాక. మనము కష్ట పరిస్థితులలో నున్నాము. అయినా అన్నివర్గాలవారు ... ఏ స్థలమైన కృషి చేసిన గడ్డుస్థితులను ధైర్యముగ ...

... ...

ఖాన్ బహదూర్ ... అన్సారీగారు ... ప్రమాద ... అధికారం హైదరాబాదులో ... అక్టోబరువరకు ...

... ...

బెంగాలు విద్యామంత్రియగు తమీజుద్దీన్ ఖాను అనేవారు హైదరాబాదుకు వచ్చినారు— ప్రభుత్వం అతిథి గానిలిచినారు. ఉస్మానియా విద్యాపీఠాన్ని చాలా చాలా మెచ్చుకొన్నారు. ఇక్కడి విద్యావిధానమును చూచి దానినుండి మేము నేర్చుకోదగినదున్నదో నేర్చుకొనిపోవుటకై వచ్చినానని వారు సెలవిచ్చిరి—

... ...

హై. పట్నములోని ... లలో ... కార్డులు ... స్టాంపులు తీసుకొనిపోండిఅని పది దినాలనుండీ అంటున్నారు. హైదరాబాదు టప్పాలోని యీ కరువును తీసివేయుట చాలా అవసరం.

ఆంధ్రమహిళా మహాసభ

నిజాంరాష్ట్రీయ ఆంధ్ర మహిళాసభ కార్యదర్శినులగు శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారు, స్థాయిసంఘసభ్యురాలగు శ్రీమతి ... గారలు నల్లగొండ ముఖ్యస్థానమునను, దేవరకొండ, మిర్యాలగూడెము, హుజూరునగరము, సూర్యాపేట, ... మొదలగు స్థలములకు వెళ్లి ఆయా స్థలములందు మహిళాసంఘములను స్థాపించిరి.

మిర్యాలగూడెమునందు ... ఆవరణలో నున్న ధర్మశాలయందు మహిళాసమావేశము ... జరిగెను. స్థానిక మహిళాసభ కార్యకర్త్రియగు శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారు మహిళాసభ్య ... చెప్పి మహిళాసంఘమును స్థాపించి మహిళాలోకమునందు దురాచారములను తొలగించుకొనిరి. శ్రీమతి సత్యవతీదేవి ... గీతమును పాడిరి. శ్రీ మాడపాటి హనుమంతరావుగారు, మహిళాభ్యుదయమునకు తగు సూచనలు ఇచ్చుచు సమావేశము ముగించిరి.

మహిళాసంఘము ఏర్పాటుచేసినది,

దేవరకొండ ... మహిళాభ్యుదయ ... జరిగెను.

సూర్యాపేటలో శ్రీ ... అధ్యక్షతన మహిళాసమావేశము జరిగినది.

మహిళాసంఘము ఏర్పాటైనది

వరంగల్లులో ... అధ్యక్షతన ... మహిళాసంఘసభ్యుల సమావేశము జరిగెను.

ఆహారస్మృత్యు దేవత!

రాష్ట్రంలోనికికూడా కాలుపెట్టింది?

దక్కన్ క్రానికల్ ... అక్టోబరునాటి పత్రికలో ఈక్రిందివార్త కలదు. "ఒకడు బిచ్చగానివలె కనబడేవాడు శుక్రవారంనాడు (... అక్టోబరు) సికింద్రాబాదు రైల్వేస్టేషనువద్ద ఒకసందులో స్మారకం తప్పి గుటుకగుటుకుమంటూ చచ్చేస్థితిలోనుండినాడు. వానిలక్షణాలనుబట్టి వాడు తిండికిలేక ఈగతికివచ్చినట్లు కనబడుచుండెను. (ఎవరో) పోలీసుఠానాకు ఈవార్తనుతెలిపిరి.

ఏ లక్ష లమంది ఎట్లామాయమైరి?

అదేనాటి దక్కన్ క్రానికల్ ... వార్త

"హైదరాబాదునగరం ... (రేషన్) ఏర్పాటు చేయుటకుగాను ఏ. ఆర్. పి. ... నగరజనుల ... చేయుచున్నారు— కొన్నిమాసాలక్రిందట ... చేసిరి. ... లెక్కల ... అని తేలెను. ఇదేమివిచిత్రం ... ప్రభుత్వం వారన్నారు. లెక్కలు ... జేయుచున్నారు.

(రెండేండ్లక్రిందటి జనాభా లెక్కలువేస్తే ... లక్షలమంది తేలిరి ... లేరు. ... వ్యాధులవలనకూడా ... కాదా! గో. ప.)

సిలోనులో సేనలఅల్లరి

కొలంబో, సెప్టెంబరు ...

సిలోను శాసనసభయగు స్టేట్ కౌన్సిలులో జె. ఆర్. జయవర్ధనీగారు తానుప్రదేశపు ప్రజలచే ఎన్నుకొనబడియుండెనో ఆప్రదేశమందు ఇద్దరు స్త్రీలను ఒకపురుషుని బ్రిటిషుసామ్రాజ్యసేనలలోని సైనికులు కొట్టిరనియు ఆమగ్గురుమిప్పుడు ఆస్పత్రిలోనున్నారనియు చెప్పిరి. ఇది మొదటిదికాకనియు, ఇదివరలో తూర్పు ఆఫ్రికావారలైన సైనికులు జనులను, విశేషించి స్త్రీలను ఈవిధముగానే బాధించినట్లు ... చెప్పిరి. జయవార్ధనీగారు "బ్రిటిషుసామ్రాజ్యసేనలలో కొందరి దుష్ప్రవర్తనను గురించి ఆందోళన"ను తెలిపెడి తీర్మానమును ప్రతిపాదించి, దానినిగురించి ఉపన్యసించునపుడు పైసంగతులనుచెప్పిరి. ఆతీర్మానములో ... ప్రభుత్వప్రధాన కార్యదర్శిని, దేశీయాంగశాఖ కార్యదర్శిని ఆసైనికులలో వెంటనే కఠినమైన ... చర్యగైకొనవలెనని కోరబడినది.

గాంధీ జయంత్యుత్సవము

... స్థానిక జిల్లా. శేషగిరిరావు ... లో శ్రీ యం. ఎ. సుబ్బారావుగారి అధ్యక్షతలో సమావేశము కాబడెను. మహాత్ముని పటమును సుందరమైన పుష్పహారాల ... అలంకరించిరి. అధ్యక్షులవారు గాంధిమహాత్ముని జీవితచరిత్రనుగూర్చి ఉపన్యసించిరి. శ్రీ ... గారు హరిజనోద్ధరణపై ఉపన్యసించిరి. శ్రీ ... జిల్లాసంఘ కార్యదర్శిగారు ఖద్దరుఉద్యమముపై ప్రజలను హెచ్చరించుచు, ... గాంధిగారు జ్ఞాపకార్థం ... ఉద్యమము సక్రమముగా జరుపుటకై ... ఏర్పాటు చేసినారనియు తెలిపిరి—

శ్రీ ఏ ... గారు ... ఉపన్యసించుచు మహాత్ముని ... కొన్ని ఆదర్శములను చూపించిరి.

శ్రీ ... గారు హిందూ మహమ్మదీయ సఖ్యతనుగూర్చి ఉపన్యసించుచు గాంధిగారు ఏర్పాటుచేసిన (౫) సత్యం, అహింస, ... రణ. హిందూమహమ్మదీయ సఖ్యతయే సాధనముగా మనము స్వరాజ్యము, స్వాతంత్ర్యము సాధించగలమనియు తెలిపిరి. శ్రీ పి నరసింహారావు బి. ఏ. ఎల్. ఎల్. బి. గారు గాంధిగారి ... గూర్చి దృఢసంకల్పమును గూర్చి ఉపన్యసించిరి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hydarabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.